విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 3, ఏప్రిల్ 2025

వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి.జాఫర్.. ధర్నా..

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం : కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు బుధవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకిస్తూ అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి.జాఫర్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రాస్తారోకో చేపట్టారు. నాలుగు కూడలి వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి ముస్లిం మైనారిటీలు స్వచ్ఛందంగా మద్దతు పలికారు. జాఫర్ మాట్లాడుతూ బీజేపీ మతోన్మాదులు పార్లమెంట్ ను తప్పు దోవపట్టించారని.. భారత రాజ్యాంగంలోని అధికరణ 25 ప్రకారం ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా నమ్మిన మతాన్ని స్వీకరించి ఆచరించే హక్కు ఉందని ఆర్టికల్ 26 ప్రకారం ధార్మిక కార్యకలాపాల కోసం మత శాఖలను స్థాపించుకుని నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. 1923, 1945 పూర్తి స్థాయి వక్ఫ్ చట్టం ప్రవేశపెట్టారని తెలిపారు. 1995, 2010, 2013 లో సవరణ చేశారు. వక్ఫ్ ఆస్తులకు వివాదం వస్తే, హై కోర్టు న్యాయమూర్తి నియమించిన ట్రిబ్యునల్‌కు ఉందన్నారు. ఇప్పుడు ఈ బిల్లులో కలెక్టర్లకు అధికారం ఇచ్చారు.దేశ వ్యాప్తంగా ఎనిమిది లక్షల 72 వేల కోట్ల ఆస్తులున్నాయని ఈ ఆస్తులను క్రమబద్ధీకరణ చేసుకుని కుట్ర దాగి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి ఆస్తి హక్కులు ఒదులుకుని దైవానికి దఖలు పరచటానికి వక్ఫ్ అంటారని.. వారసులకు కూడా హక్కు ఉండదని.. ప్రవక్త ముహమ్మద్ కాలం నుండి ఆచరణాలో ఉందని తెలిపారు. ముస్లిమేతరులు వక్ఫ్ చేయటానికి అర్హులు కారు అన్నపుడు, వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు సిఒఒలుగా అర్హులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధమన్నారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ స్వామి, దర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, బి.రమణ ఎన్.రాజేష్ గూడ్, ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ బంగారు బాషా, నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా, నగర కార్యవర్గ సభ్యులు వీకే కృష్ణ, ఎం.శ్రీనివాసులు, ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఖాజా, ఏఐటీయూసీ జి.దుర్గ, రాజు, నాగేంద్ర, అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాదా గాంధీ, నగర మేయర్ వశము, వైసీపీ నాయకులు నధీమ్, ఫయాజ్, సిపిఎం నాయకులు రామిరెడ్డి, వరి పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడపాలి

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-గుంతకల్ : వివిధ ప్రాంతాలకు ప్రజల సౌకర్యం కోసం బస్సులు నడపాలని గుంతకల్ డివిజన్ కార్యదర్శి వీరభద్ర స్వామి అన్నారు. బుధవారం సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, రూరల్ కార్యదర్శి రాము రాయల్ మాట్లాడుతూ గతంలో దాతలు గుంటకల్ బస్టాండ్కు మూడున్నర ఎకరాలు, గుత్తి బస్టాండ్, డిపోకు ఐదు ఎకరాలు, పామిడి బస్టాండ్కు రెండు ఎకరాలు , పేద ప్రజల ప్రయాణ సౌకర్యార్థం దాతలు విరాళాలు ఇచ్చారని అందుకు భిన్నంగా ఆర్టిసి డీఎం ఇష్టానుసారంగా మూడు బస్టాండ్లలో స్థలాలు అద్దెకిచ్చారని మండిపడ్డారు. ఫలితంగా ప్రయాణికులు సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతు న్నారన్నారు. గతంలో కళ్యాణ్‌దుర్గం, పత్తికొండ, ఉరవకొండ, రాయదుర్గం, పెద్దోడు గూరు, నాగసముద్రం, బేతంచర్లకు సర్వీసులు ఉండేవి... నేడు తిరగడం లేదు కావున .. లాభాలు చూసుకోకుండా ఆ రూట్లలో బస్సులు నడపాలని కోరారు. విజయవాడ (అమరావతి)కు సాయంత్రం ఒకటి, రాత్రి ఒకటి ట్రిప్పు మాత్రమే నడుస్తున్నాయని... గుంతకల్ నుండి బస్సు నడపాలని, హైదరాబాద్, శ్రీశైలం కూడా బస్సులు వేయాలని.. మూడు బస్టాండ్లలో ప్రయాణికులకు సౌకర్యంగా కుర్చీలు, ఫ్యాన్లు, బాత్రూంలు మరమ్మతులు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య, ఆటో యూనియన్ నాయకులు శివ ,ఏఐటీయూసీ మండల కోశాధికారి చిదాంబరం, రైతు సంఘం నాయకులు ఉమర్ భాష, సిపిఐ శాఖ కార్యదర్శులు నందు, వెంకట నాయక్, నూర్ మహమ్మద్, జికొట్టాల ఆటోసూరి, రమేష్, మధు బాబు. చెన్నకేశవులు, దౌలా మిల్లు హమాలీలు, ఏఐవైఎఫ్ నాయకులు బాబి పాల్గొన్నారు.

రెన్యూవబుల్ ఎనర్జీ జోన్ ఫేజ్-1"ప్రాజెక్టు దక్కించుకున్న రెసోనియా లిమిటెడ్

విశాలాంధ్ర- అనంతపురం : ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ ఫర్ ఇంటిగ్రేషన్ ఆఫ్ అనంతపూర్-!! రెన్యూవబుల్ ఎనర్జీ జోన్ ఫేజ్-! ప్రాజెక్ట్ కొరకు బిడ్ దాఖలుపరచి విజయవంతంగా దక్కించుకుందని సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. 2025లో టారిఫ్ ఆధారిత పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా రిసోనియా లిమిటెడ్ వారికి ఈ ప్రాజెక్టు ఇవ్వటం జరిగినదన్నారు. ఈ సందర్భంగా శ్రీ అరుణ్ శర్మ, ముఖ్య కార్య నిర్వహణాధికారి, రెసోనియా లిమిటెడ్ మాట్లాడుతూ, అనంతపూర్-!! రెన్యూవబుల్ ఎనర్జీ జోన్ ఫేజ్-!ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌లో పవర్ ట్రాన్స్ మిషన్ విస్తరణను పెంపొందించటమే కాక రిన్యువబుల్ ఎనర్జీ (పునరుత్పాదక శక్తి)ని గ్రిడ్లకు అనుసంధానించు దేశ వ్యాప్త ప్రయత్నాలలో ఒక కీలకమైన లింకుగా పనిచేస్తుంది అన్నారు. అంతేకాక ఈ మా ప్రయత్నం దక్షిణాది రాష్ట్రాల మార్కెట్ లోనికి రెసోనియా ఉనికి ప్రవేశాన్ని సులభతరం చేస్తుందన్నారు. ఇంకనూ గ్రిడ్ స్థిరత్వం విశ్వసనీయత పెంపొందించుట కొరకు అనంతపురం-!! పూలింగ్ స్టేషన్ వద్ద 300 ఎమ్‌విఆర్ స్టాట్కామ్ ఈ ప్రాజెక్టు స్వరూపంలో చేరి ఉంటుందన్నారు. భారదేశంలో శిలాజ రహిత ఇంధన-ఆధారిత (నాన్-ఫాజిల్ ఫ్యూయల్ బేస్డ్) విద్యుత్ ఉత్పత్తి సామర్ధ్యతను పెంపొందించుటకు చేపట్టిన ప్రయత్నాలకు ఈ పాజెక్టు దోహదపడుతుందన్నారు. భారతదేశానికి సుస్థిరమైన హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ) అందించు భవిష్యత్తుకు మార్గదర్శకమవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు భారతదేశంలో పునరుత్పాదక ఇంధనం (రిన్యువబుల్ ఎనర్జీ) యొక్క మౌలిక సదుపాయాలను పటిష్ట పరచుటలో ఈ మైలురాయి పాజెక్టు కీలక పాత్రను పోషించటమే కాక, 2030 నాటికి 500 జీవి పునరుత్పాదక ఇంధన సామర్ధ్యం సాధించాలనే దేశ ప్రతిష్టాత్మక లక్ష్యానికి సహకరిస్తుందన్నారు.

టీడీపీ ప్రజా దర్బార్‌కు స్పందన

విశాలాంధ్ర-గుత్తి స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథిగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి, పామిడి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. అనంతరం ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వేసవిలో గుత్తి పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా దర్బార్ అనంతరం ఎమ్మెల్యే టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. టీడీపీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు చికెన్ శీనా, బోయ రమేష్, జక్కలచెరువు ప్రతాప్,టీడీపీ సీనియర్ నాయకులు కోకో కోల జిలాన్, కోనంకి కృష్ణ, అడ్వకేట్ సోమశేఖర్, హెచ్ఎం రసూల్, పిల్లెలి కృష్ణయ్య, సుధాకర్, వేణు, రియాజ్,చెరుకూరి లక్ష్మణ్, ఆర్.ఎస్. రాజ,నిజాం,ఎస్ఎం భాష,హెచ్ఎం జిలాన్, రామకృష్ణ, రైటర్ రామకృష్ణ, ఖలీల్, కొనకొండ్ల సూరి, జఫరుల్లా, మొయినుద్దీన్, సంపత్ కుమార్, కళ్యాణి, సునీత, కాలువ శ్రీదేవి పాల్గొన్నారు.

రీ సర్వే పనులను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయండి

విశాలాంధ్ర-అనంతపురం : విజయవాడ సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి బుధవారం పిజిఆర్ఎస్, రీసర్వే, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో రీసర్వేకి సంబంధించి మొబైల్ యాప్‌ను ఆర్ఎస్ డీటీలు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు, లాగిన్ అయి పనులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని, వాటి స్థితిగతులను తెలుసుకొనుటకు సులభతరంగా ఉంటుందన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామసభల ద్వారా పూర్తిగా మండలానికి రెండు గ్రామాలను ఎంపిక చేసిన వెంటనే రీ సర్వే పనులు ప్రారంభించాలన్నారు. అనంతరం వీసీ నుంచి కలెక్టర్ వినోద్ కుమార్. మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ విధంగా పరిష్కరించాలని ఒక వర్క్ షాప్‌ను నిర్వహించి వారి వద్దనుండి వచ్చిన సలహాలు తీసుకొని వాటిని పరిష్కరించేందుకు సిసిఎల్ఏకి పంపడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

హార్టికల్చర్ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయదుర్గం : ఏప్రిల్ 8 తేదీన అనంతపురంలో జరిగే హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం రాయదుర్గం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా ప్రకటించిందని... వెనుకబడిన, కరువు పీడిత ప్రాంతంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో మామిడి, అరటి, చీనీ, బత్తాయి, దానిమ్మ, టమాట, మిర్చి, కూరగాయలు, పూలు తదితర పంటలు కష్టపడి పండించే రైతులు ఉన్నా సాగునీటి వనరులు కరువయ్యాయన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర, కోల్ట్ స్టోరేజ్లు, గోడౌను వసతులు మృగ్యం, ప్రాసెసింగ్ యూనిట్లు , ఇతర ప్రాంతాలకు పంపడానికి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఎగుమతులు 90 శాతం వరకు సబ్సిడితో మైక్రో ఇరిగేషన్ పథకాలు అందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు సీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులందరికి 800 అడుగుల వరకు ఉచితంగా వేయాలన్నారు. ఉద్యాన యాంత్రీక పథకం ద్వారా పవర్ టిల్లర్, పవర్ వీడర్లు, బ్రెష్ కట్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, బ్యాటరీ (స్ప్రేయర్లు, ట్రా మౌంటెడ్ స్ప్రేయర్లు 75 శాతం సబ్సిడీతో అవసరమైన రైతులందరికీ అందించాలన్నారు. బీమా పథకాన్ని అనుసం ధానించాలనీ కోరారు. తమలపాకు తోటలు పెంచుకునేందుకు, అవిశ విత్తనాలు సబ్సిడీపై రైతాంగానికి పావలా బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు కార్యక్రమంలో. ఏఐవైఎఫ్ అనంతరం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ తాలూక ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తిప్పేస్వామి సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న గాంధీనగర్ కాలనీ శాఖ రుద్ర రమంజి తదితరుల పాల్గొన్నారు.

విశాలాంధ్ర- శింగనమల : సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శింగనమల సిపిఐ కార్యాలయంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ కరపత్రాలను విడుదల చేశారు.

అరాచకాలు ఎదుర్కొనేందుకు సిద్ధం...

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

విశాలాంధ్ర-బ్యూరో, అనంతపురం: అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కొనేందుకు వైసీపీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు చేశారని మండిపడ్డారు. అయినా 51 స్థానాలకు గాను 39 స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందని చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమ పార్టీ గుర్తు మీద గెలిచిన ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉన్నాయని ఇలాంటి తరుణంలోనూ అధికార పార్టీ నేతలు దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో కూడా వైసీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు తన పార్టీలోకి తీసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. "అంత ఉబలాటంగా ఉంటే.. చట్ట పరిధిలో అవకాశం ఉంటే స్థానిక సంస్థలను రద్దు చేయండి. ఎన్నికలకు వెళ్దాం. అంతేగానీ ఇలా దొడ్డిదారిలో తీసుకోవడం ఏంటి? రామగిరిలో మాకు మెజార్టీ లేదని, ఎంపీపీ అభ్యర్థి కూడా లేరని పరిటాల సునీతే స్వయంగా చెప్పారు. కానీ రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ విషయంలో జరిగిన దౌర్జన్యాలు ఏంటి? 15, 20 ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులను మళ్లీ తీసుకురావాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు కూడా చేతులెత్తేశారన్నారు. పాపిరెడ్డిపల్లిలో కురుబ లింగమయ్య కుటుంబానికి మా పార్టీ అండగా ఉంటుంది. ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ కుటుంబానికే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ అండగా ఉంటారు" అని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో 2029 నాటికి పేదరికం లేకుండా చేస్తానని, 2047 నాటికి కుటుంబ తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఎంత మంది పేదరికంలో ఉన్నారో ప్రకటించాలన్నారు

చిరుత పులిని చంపారంటున్న పట్నం రాజేశ్వరి ఆరోపణ నిజమేనా?

విశాలాంధ్ర-గార్లదిన్నె : కల్లూరు గ్రామపంచాయతీలో గత కొద్ది రోజులుగా మండల వ్యాప్తంగా దుమారం రేపుతున్న బుడగజంగాల కాలనీకి చెందిన ఇరు వర్గాల పోరు మధ్యలో తాజాగా ఓ చిరుత పులిని చంపి విందు చేసుకున్నారు అంటూ ఓ ఆరోపణ తెరపైకి వచ్చింది. అందులో మండలంలో ఒక రాజకీయ నాయకుడి హస్తం ఉందని, పులి మాంసం భాగాలు వేసుకొని తీసుకున్నారని ఆరోపణ సంచలనం రేపుతోంది. ఇరు వర్గాల పోరులో చట్టాన్ని తారుమారు చేయనివ్వమని, ఈ కేసులో న్యాయం జరిగేదాకా ఎక్కడ దాకైనా పోరాడుతామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి తెలిపారు. కొద్ది రోజులుగా కల్లూరులో ఒకే వర్గంలో తలెత్తిన ఆధిపత్య పోరుపై నేరస్తులను శిక్షించేలా వారి పైన చట్టపరమైన కేసులు నమోదు చేయాలని లేనియెడల జిల్లా మెజిస్ట్రేట్ దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని తెలిపారు.

జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్‌గా జెసీ శివ్ నారాయణ్ శర్మ

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురం జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్‌గా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ బాధ్యతలను స్వీకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించడానికి జిల్లాల జాయింట్ కలెక్టర్‌లను పర్సన్-ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్‌గా జాయింట్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం సంస్థ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్‌పర్సన్ జాయింట్ కలెక్టర్‌ని గ్రంథాలయం సంస్థ సెక్రెటరీ రమ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

వంద శాతం సాధారణ డెలివరీలు

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వందశాతం సాధారణ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటామని సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రోహినాథ్ తెలిపారు. బుధవారం స్థానిక సీహెచ్‌సీలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీలు, మాతా శిశు సేవలు పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. గర్భిణీ స్త్రీలక క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా తగిన చర్యలు తీసుకుం టామన్నారు. తరిమెల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వ్యాధి నిరోధక టీకాల లక్ష్యం సాధిస్తామని తెలిపారు.

ఐసయ్య సేవలు మరువలేనివి..

విశాలాంధ్ర-గార్లదిన్నె : మండలంలోని కేశవాపురం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జి.ఐసయ్య పదవీ విరమణ చేసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.అనిత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జి.ఐసయ్య ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో అనేక సంవత్సరాలుగా పనిచేసి ఉత్తమ సేవలందిచారని కొనియాడారు. ఎంఈఓ వెంకట రమణ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించి బహుమతిని అందజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్, విద్యాశాఖ కమిటీ చైర్మన్ శ్రీమతి లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆటిజంపై దృష్టి పెట్టండి ..

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లా ప్రభుత్వాసుపత్రి (జిజి హెచ్) ఓపీ నెంబర్ 99లో మంగళవారం ఆర్‌బిఎస్‌కె, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా.జి.నారాయణ స్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఈ.బీ. దేవి ఆటిజం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మనోవైద్య నిపుణుడు డా. విశ్వనాథ్ రెడ్డి, మానసిక వైద్య విభాగం నుండి వచ్చిన డా. రవి ఆటిజం లక్షణాలు, పిల్లల్లో కనిపించే సమస్యలు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానాలు గురించి విశదంగా వివరించారు. క్లినికల్ చైల్డ్ సైకాలజిస్ట్ సుందరరావు సిరిగిరి ఆటిజం ఉన్న పిల్లల మానసిక, సామాజిక అభివృద్ధి కోసం తల్లిదండ్రులు పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ఉచితంగా కలర్ బుక్స్, స్కెచ్ పెన్సిల్స్ అందజేశారు

పగడాల ప్రవీణ్ మృతిపై శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-యాడికి : మండలంలో పాస్టర్స్, క్రైస్తవుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో రెవరెండ్ పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణానికి సంతాపంగా బుధవారం స్థానిక పాత పోలీస్ స్టేషన్ దగ్గర నుండి బైబిల్ మిషన్ చర్చి వరకు భారీ ఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు. పగడాల ప్రవీణ్ భార్య పిల్లల కుటుంబము కొరకు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో యాడికి పాస్టర్స్ రెవరెండ్ బి.సోలోమోన్, జాన్ సుధాకర్, రంగారావు, మత్తయ్య, జాన్ మోసే, పౌలు, సుధాకర్, ఏసన్న, అనిల్ జాషువా, చార్లెస్, బెన్నయ్య, పౌలు, ఫిలిప్పు, ప్రవీణ్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

కంటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-యాడికి : ఈ నెల 1 నుండి 7 తేదీ వరకు అంధత్వ నివారణ వారోత్సవాల సందర్భంగా తాడిపత్రి డివిజన్ ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి మధుసూదన రాజు బుధవారం పిన్నేపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్లకోమా, దృష్టి లోపం నుండి కంటిని కాపాడుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేసి, కంటి ఆపరేషన్ కోసం వృద్ధులను ఎంపిక చేశారు. జిల్లా కేంద్రంలోని శారదానగర్‌లో ఉచిత కంటి ఆపరేషన్లు ప్రతి నెలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాడికి పి.హెచ్.సి. వైద్యాధికారి పరమేశ్వర్, 104 అనీల్ హెచ్.ఎస్. ఏఆర్‌పి గౌడ్, వైద్య సిబ్బంది, పాఠశాల హెచ్ఎం గోవిందమ్మ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని కురవల్లి గ్రామంలో లక్ష్మమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి గౌనూరు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి టీడీపీ నాయకుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున ఒక్కొక్క ఆలయ నిర్మాణానికిరూ.20వేలను విరాళం ఇచ్చారు. రెండు గ్రామాలకు రూ.40 వేలను అలాగే బుధవారం కొలగనహల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.15000ను ఆలయ కమిటీ సభ్యులకుఅందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభాకర్ నాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

13న ఉచిత సామూహిక వివాహాలు

విశాలాంధ్ర-గుంతకల్: ఏప్రిల్ 13వ తేదీన నిర్వహించనున్న ఉచిత సామూహిక ఉచిత వివాహాల ఆహ్వాన పత్రికలను బుధవారం గుంతకల్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఎదుట నగర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి అప్పాల ప్రసాద్‌చే ప్రారంభించారు. నాగసముద్రం లక్ష్మీ కదిరి నరసింహ స్వామి రథోత్సవం సందర్భంగా ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించనున్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ ఆధ్వర్యంలో 2018 నుంచి ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించబడుతున్న విషయం తెలిసిందే. జిల్లా ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి పెరవలి పారా విశ్వనాథ్, నగర ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు, కాకర్ల ప్రకాష్ గోపా జగదీష్, డాక్టర్ పత్తి హిమబిందు, ఇల్లూరు లక్ష్మీనారాయణ, ఆర్ వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

రైతు కూలీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కూడేరు : రైతు కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ దగ్గర నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కూటమి ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ హామీలను వెంటనే అమలు చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి సంవత్సరం రూ.20వేల పెట్టుబడి సాయం అందించాలని, కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం తక్షణమే సమగ్ర కవులు చట్టాన్ని చేయాలని, హంద్రీ, నీవా లైనింగ్ పనుల కొరకు విడుదల చేసిన జీవో నెంబర్ 404,405లను రద్దు చేసి వెంటనే లైనింగ్ పనులు ఆపాలని హంద్రీనీవా కాలువను 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలని, నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు భూమి ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కామ్రేడ్ ఈ.రాయుడు ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి, కామ్రేడ్ సంజప్ప మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు, కామ్రేడ్ ఈశ్వరయ్య మండల ఉపాధ్యక్షులు, కామ్రేడ్ పరుశురాం మండల కోశాధికారి, కామ్రేడ్ రాజేష్ అరుణోదయ సాంస్కృతిక సమైక్య కూడేరు మండల కార్యదర్శి, వీరితోపాటు దాదాపు 100 మంది ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

అనంత పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: రాష్ట్రస్థాయి 27వ ఇంటర్ పాలిటెక్నికల్ స్పోర్ట్స్ పోటీలలో అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. మెకానికల్ వై మహేష్ 800,1500 మీటర్ల గోల్డ్ మెడల్,400 ఐ4 మీటర్లు ప్రకాష్ నాయక్, మహేంద్ర, మహేష్ రెండవ స్థానం, 1000ఐ4 రుక్సానా, మహిత, సిరివల్లి, నిక్షిత మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలను బుధవారం ప్రిన్సిపల్ సి.జయచంద్రారెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

ఉపాధి పనులపై సమీక్ష ..

విశాలాంధ్ర-కనేకల్ : కనేకల్ గ్రామంలో బుధవారం ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్ఆర్జీఎస్ వారి సమావేశం నిర్వహించారు. 2025 2026లో జరిగిన ఉపాధి పనులు చేయబోయే పనులు గురించి కూలీల సంఖ్యను పెంచడం కోసం, పనుల గుర్తింపు, పశువుల నీటి తొట్టెల నిర్మాణంపై చర్చించారు.

నార్పలలో ఘనంగా ఉట్ల పరుష

విశాలాంధ్ర-నార్పల :- మండల కేంద్రంలో తిక్కయ్య స్వామి 101 ఆరాధన మహోత్సవం సందర్భంగా బుధవారం ఉట్ల పరుష మహోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. నార్పలకు చెందిన సుంకులమ్మ వీధికి చెందిన చిలమకూరు రామకృష్ణ ఉట్ల మాను ఎక్కి అందరినీ అబ్బుర పరిచాడు. మొదటగా టెంకాయ కొట్టిన అశోక్ తిక్కయ్య స్వామి ఆలయ సేవకులు బహుమతి ప్రదానం చేశారు.

21 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు

విశాలాంధ్ర-డీ.హిరేహాల్ : మండలంలోని మురడి గ్రామం ఆంజనేయ స్వామి రథోత్సవం సందర్భంగా 21 జంటలకు దేవస్థానం తరపు నుండి ఉచిత వివాహాలు నిర్వహించారు. వధూవరులకి పెళ్లి దుస్తులు, పెళ్లి కూతురికి మంగళ సూత్రం ఇచ్చి వివాహం జరిపారు పెళ్లికి వచ్చిన వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కాలువ భరత్, ఎంపీటీసీ తలారి గంగాధర దంపతులు హాజరయ్యారు.

తక్షణమే పీఆర్‌సీ కమిటీని వేయాలి

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట వేలాది మంది ఉపాధ్యాయులు భారీ ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ తక్షణమే పీఆర్‌సీ కమిటీని వేసి పెండింగులో ఉన్న డీఏలను విడుదల చేయాలని, రూ.25 వేల కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, మధ్యంతర భృతి 30 శాతం వెంటనే ప్రకటించాలని, ఇంగ్లీష్ మీడియంకు సమాంతరంగా తెలుగు మీడియం కొనసా గించాలని సీపీఎస్, జీపీఎస్, విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, జీవో నెంబర్ 57ను అమలు చేయాలని జీవో నెంబర్ 117 ను రద్దుచేసి పూర్వం ఉన్న పాఠశాల వ్యవస్థని కొనసాగించాలని కోరారు.

విద్యార్థులను అభినందించిన ఉప కమిషనర్

విశాలాంధ్ర-గుంతకల్ : కసాపురం దేవాలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎస్.కె.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సేవలందించడం చాలా సంతోషంగా ఉందని ఉప కమిషనర్ కే.వాణి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఉగాది సందర్భంగా మార్చి 3 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు గ్రామోత్సవం, రథోత్సవం, లంకా దహనోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కసాపురం దేవస్థానం వారి ఆహ్వానం మేరకు ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్లు నిర్మించాలి..

– ఎమ్మెల్యే కందికుంటకు సిపిఐ నాయకుల వినతి

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్థానిక సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. మండల వ్యాప్తంగా 107 పల్లెలు ఉన్నాయని.. ప్రజలు వృద్ధులు దివ్యాంగులు స్త్రీలు విద్యార్థిని విద్యార్థులు మరుగుదొడ్లకు పోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని స్థానికంగా బస్టాండ్‌లో మరుగుదొడ్లు ఉన్నా కూడా ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తక్షణమే మరుగుదొడ్లు మరమ్మత్తులు చేసి ప్రజలకు ఉపయోగపడంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్వి రమణ దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అంజన బాబు మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య అశోక్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రకృతి వ్యవసాయం భేష్..

మంచి ఫలితాలు సాధించిన మహిళా రైతును అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-రొళ్ల: ప్రకృతి వ్యవసాయం ద్వారా మంచి ఫలితాలు సాధించిన లక్ష్మమ్మ మహిళా రైతును కలెక్టర్ టీఎస్ చేతన్ అభినందించారు. బుధవారం రొళ్ళ మండలంలోని హనుమంతు నాయని గ్రామంలో లక్ష్మమ్మ అనే మహిళా రైతు అంతర్ పంటల వల్ల ఎలాంటి ఆదాయం వస్తుందని కలెక్టర్ ఆరా తీశారు. మహిళా రైతు లక్షమమ్మ మాట్లాడుతూ 2 ఎకరాల పొలంలో ప్రకృతి వ్యవసాయం పద్ధతితో బొప్పాయి, వక్కతో పాటు ఆకుకూరలు, దుంపలు ముల్లంగి, క్యారెట్టు, బీటరూట్, ఉల్లి, కాకర, బెండా వంగా, టొమాటో, అనుములు పంటలు పండిస్తున్నానని, తెలిపారు నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఆదాయం లభిస్తుందని తెలిపారు. అర ఎకరా దానిమ్మ పంట పంట పీఎండీఎస్ మోడల్ చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది క్రమం తప్పకుండా రెండున్నర సంవత్సరాల నుంచి ఉత్సాహ పరిచి మెలకువలు తెలిపారని.. అంతేకాకుండా జీవామృతాలు తయారీ విధానం తెలిపి క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలించి సలహాలు ఇచ్చారన్నారు. 15 నెలల వక్క పంట ఆరోగ్యంగా ఉన్నది ఇంకో 3 సంవత్సరాలకు కాపు వస్తుందని చెప్పారు.

7 నేలల బొప్పాయి ఇంకో నేలలో మొదటి కాపు మార్కెట్ చేస్తామని ఈ పొలంలోనే 4 నెలల ముందు మెంతి, పాల కూర, కోతిమీరా, సబక్షి అకుకూరలు క్యారెట్ వేశానన్నారు.

ఏటీఎం మోడల్‌లో వేసిన కురగాయలు వేసిన 15 రోజుల నుండి ఊర్లోను మార్కెట్‌కి రోజూ తీసికొని వెళ్ళే విక్రయించగా రోజుకు రూ.700 1500 వరకు 3 ఆదాయం వచ్చిందన్నారు. ధనిమ్మలో మోడల్‌లో మా పశువులకు పచ్చి మేత దొరుకుతోందని వివరించారు. దీంతో ఆ మహిళా రైతును కలెక్టర్ అభినందించారు. మునగ లేక అవిస వంటి నత్రజనిని స్థిరీకరించే పంటలను అంతర పంటలుగా పండించేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ వ్యవసాయ అధికారి ఏ.సుబ్బారావు పకృతి వ్యవసాయ అధికారి లక్ష్మణ్ నాయక్, మడకశిర ఏవో నరేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ రాష్ట్ర జట్టుకు ధర్మవరం బాలుడు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: జాతీయ స్థాయిలో ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు చిత్తూర్ నగరంలో నగరంలో జరగనున్న యూత్ బాస్కెట్‌బాల్ రాష్ట్ర జట్టు క్యాంపునకు ధర్మవరం పట్టణానికి చెందిన ఎం.కార్తీక్ నాయక్ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 8వ తేదీ నుండి 11 వరకు కాకినాడ జిల్లా పిఠాపురంలో జరిగిన ఉమ్మడి బాలుర బాస్కెట్బాల్ జిల్లా జట్టు తరఫున పాల్గొని ప్రతిభ ఎంపికయ్యారని తెలిపారు.వీరి ఎంపిక పట్ల, ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రా రెడ్డి, ధర్మాంబా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేదాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, గవర్నమెంట్ హై స్కూల్ పిడి. నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో రాణించి ధర్మవరం పట్టణానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.

అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టండి..

మద్దతు పలికిన 26 మంది కౌన్సిలర్లు

విశాలాంధ్ర-కదిరి/పుట్టపర్తి : మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ 26 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌తో కలిసి పుట్టపర్తిలో కలెక్టర్ చేతన్‌ను కలిశారు. దీంతో కదిరి మున్సిపల్ రాజకీయం రసవత్తరంగా మారింది. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం చైర్ పర్సన్‌పై కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో క్యాంపు రాజకీయాలు కూడా నడిచాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో పాటు నాలుగు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు అవిశ్వాసానికి తావు లేకుండా పోవడంతో కౌన్సిలర్లు ఏమీ చేయలేని పరిస్థితులు ఉండిపోయారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులకు విఘాతం కలుగుతోందని కౌన్సిలర్లు బాహటంగా విమర్శలు ఎక్కుబెట్టారన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి కాముకుడని ఆయన సారథ్యంలో కదిరి మున్సిపాలిటీ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందాలని కౌన్సిలర్లు అందరూ కోరుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మెజారిటీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కలెక్టర్ ను కలిసినట్లు తెలియజేశారు. మార్చి నెల పూర్తయినప్పటికీ కనీసం బడ్జెట్ ప్రవేశ పెట్టుకోవడానికి కూడా చైర్ పర్సన్ అనుమతులు ఇవ్వని పరిస్థితి కదిరి మున్సిపాలిటీలో నెలకొని ఉందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

పదవీ విరమణ జీవితంలో ముఖ్యమైన ఘట్టం : ఎస్పీ

విశాలాంధ్ర, పుట్టపర్తి: పదవీ విరమణ చేయడం జీవితంలో ప్రతి ఉద్యోగికి ముఖ్యమైన ఘట్టమని ఎస్పీ శ్రీమతి వి.రత్న పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న, కదిరి అప్ గ్రేడ్ ఎస్ఐ రమణారెడ్డి, హిందూపురం ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ జైపాల్ పదవీ విరమణ చేయడంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో వీరు అందించిన సేవలను కొనియాడారు. 34 సంవత్సరాల పాటు వీరు పోలీసు శాఖలో అంకితభావంతో పని చేశారని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఇన్నాళ్లు పోలీసుశాఖలో చక్కటి పనితీరును కనబరిచారని, ఇకనుండీ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఏవో సుజాత ,సూపర్డెంట్ సరస్వతి, ఎస్బి,సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఆర్ ఐ మహేష్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఏఆర్ సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య..

ప్రిన్సిపాల్ మహాలక్ష్మి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రిన్సిపాల్ మహాలక్ష్మి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు మల్లికార్జున ప్రభాకర్ పెద్దన్న తదితరులు మండలంలోని పలు గ్రామాలలో, పట్టణంలోని ముఖ్యమైన కూడలిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నైపుణ్యం, అనుభవం గల అధ్యాపకులచే విద్యా బోధన చేయిస్తుండటం వల్ల ఏటా మంచి ఫలితాలను వస్తూ పట్టణములో ఓ మంచి గుర్తింపు కలిగిన పాఠశాలగా ఉందని తెలిపారు. ప్రైవేట్ కళాశాలలో ఫీజుల బెడద ఉంటుందని, అదే ప్రభుత్వ కళాశాలలో ఎటువంటి డబ్బు తీసుకోకుండా ఉత్తమమైన బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు కూడా వర్తించడం జరుగుతుందని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు, యోగ, ఆరోగ్యంలాంటి వాళ్ళ విషయాలను కూడా నేర్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఇంటర్మీడియట్ ఫస్ట్, ద్వితీయ సంవత్సరంలో తమ పిల్లలను చేర్పించాలని వారు తెలిపారు. మా కళాశాలలో బాలికల సంఖ్య పెంచేందుకు తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజలు మనల్ని నమ్మి ఓట్లు వేశారు.. వారి సమస్యలపై దృష్టి పెట్టండి

పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రజలు మా కంటే ఎక్కువగా స్థానిక నాయకులైన మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారు.. వారి సమస్యలు తీర్చే బాధ్యత కూడా మనపై ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ నిర్వహించగా వివిధ కాలనీలకు చెందిన ప్రజలు కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పార్టీ సమావేశంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిందని, ఇక నుంచి మనం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికంటే అధికారంలో ఉన్నప్పుడే మనపై బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు మీపై నమ్మకంతో ఓట్లు వేశారని... ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పార్టీలో పదవులు ఇతర పనులు జరగడం లేదన్న ఆవేదన కొంతమందికి ఉందన్నారు. అయితే అధికార పార్టీలో ఉన్నప్పుడు మనకు కొన్ని పరిమితులు ఉంటాయని కార్యకర్తలు వాటిని అర్థం చేసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కువమందికి పదవులు వస్తే... అది ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇకనుంచి ప్రతి ఒక్కరు తమ వార్డు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. వారి సమస్యలను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. 12 మందికి రూ.7.68 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై మరింత దృష్టి పెట్టండి

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.. మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు మరింత దృష్టి సారించాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జి పల్లె రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వెంకట సాయి ఐటిఐ కళాశాలలో బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధ్యక్షతన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దన్నారు. తాగునీటి సమస్యను తొలి ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజా గ్రీవెన్స్ కు 335 అర్జీలు వచ్చాయని, సమస్యల పరిష్కారాని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. భూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయని, రెవిన్యూ అధికారులు భూతగాదాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు గా స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే పల్లె హెచ్చరించారు. ప్రతి పనికి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజల నుంచి పిర్యాదులు అందుతున్నాయని, ఇది మంచి పద్ధతి కాదని అసహనం వ్యక్తం చేశారు. మీ తీరు ఇలాగే ఉంటే సంబంధిత అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓడిసి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చుచేయాలని మైనారిటీ నాయకులు చికెన్ షాను, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఆరీఫ్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యం లేక, మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నాయని నివారణకు ప్రణాళికలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు విస్తరణ చేపట్టి ఆక్రమణ దారులపై కేసులు నమోదు చేయాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ సభ్యులు పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్లు జయచంద్ర, సాగునీటి సంఘం అధ్యక్షుడు బొడ్డు జయన్న, తుమ్మల మహబూబాబాద్, జవుళి బాబా, డాక్టరు జాకీర్ అహ్మద్, నిజాం, బోర్వేల్ రమణ, కంచి సురేష్, ఘంటా శ్రీనివాసులు, కొత్త సుధాకర రెడ్డి, గొల్లపల్లి లక్ష్మీనారాయణరెడ్డి, వైదేహి పాల్గొన్నారు.

పాలిసెట్ ఉచిత శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ ఉచిత శిక్షణా తరగతులు సజావుగా ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. బుధవారం మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ఈనెల 1వ తేదీతో ముగిశాయని, తద్వారా బుధవారం ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులకు వందమంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం ఫిజికల్ సైన్స్, కెమిస్ట్రీ, గణితం అధ్యాపకులు హరిబాబు, మల్లికార్జున, ప్రదీప్‌లు పా లిసెట్ పరీక్షకు సంబంధించిన పలు సూచనలు, పరీక్ష ప్రశ్న పత్రంపై వివరించడం జరిగిందన్నారు. ఈ ఉచిత శిక్షణా తరగతులు ఏప్రిల్ 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణలో అప్పుడప్పుడు స్లిప్ టెస్ట్‌లు నిర్వహిస్తామని, చివరి తేదీన మోడల్ టెస్ట్ ఉంటుందన్నారు. తద్వారా ప్రవేశ పరీక్షల్లో విద్యార్థుల స్థాయి తెలుస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఉపాధ్యాయుని ఔదార్యం.. విద్యార్థుల ఆకలితీరేందుకు చేయూత

విశాలాంధ్ర-ఒడిసి రూరల్ : ఎంతకాలం బ్రతికామన్నది కాదు ఎంతమందికి సహాయం చేస్తున్నాం అనే నానుడిని నిజం చేస్తున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కమ్మల నాగరాజు .. ఓబుల దేవర చెరువు మండల డబురువారిపల్లి ప్రాథమిక పాఠశాలలో రెండేళ్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయడు కమ్మల నాగరాజు విద్యార్థులకు విద్య నేర్పించడంతో పాటు నిత్యం ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్స్, నిత్యం అందుబాటులో ఉంచి వారి విద్యఅభివృద్ధికి ఎంతో తోడ్పాటును చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాలలో పైకప్పు పెచ్చులు ఊడిపోవడంతో గ్రామస్తులతో పాటు తను ఆర్థిక సహకారం అందించి దానిని బాగు చేయించారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి ఆటపాటలతో పాటు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్నారు. తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులందరికీ రెండు జతల దుస్తులు పంపిణీ చేశారు. నవోదయ ఎంట్రన్స్‌పై విద్యార్థులకు అవగాహన కలిగించి వారికి కావాల్సిన గైడ్లు, పుస్తకాలను పంపిణీ చేశారు. వేసవి సెలవులు ప్రారంభం నుండి ఏమీ తినకుండా ఆకలితో ఉదయం 7.45లకే విద్యార్థులు పాఠశాలకు వస్తుండడంతో తన సొంత ఖర్చులతో ఉదయం పూటే నిత్యం విద్యార్థులకు వేసవి సెలవులు ముగిసేంతవరకు టిఫిన్ అందిస్తున్నారు. ఉపాధ్యాయుడి ఔదార్యం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

– ఎమ్మెల్యే కందికుంట

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ హాజరవ్వగా మండల ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా డిపార్ట్మెంట్ పరంగా ఐదు ఫిర్యాదులు రెవిన్యూ ఫిర్యాదులు 45 పంచాయతీ 35 పోలీస్ వ్యవస్థలో మూడు ఫిర్యాదులు హౌసింగ్ పై 13 ఎలక్ట్రిషన్ రెండు ఫిర్యాదులు ఐసిడిఎస్ ఒక ఫిర్యాదు ఎమ్మెల్యేకు ఫిర్యాదులు అందజేశారు ఇక ప్రభుత్వ భూములు కొద్దిమంది భూస్వాములు ఆక్రమించుకున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు వీటిపై స్పందిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అన్యాయం జరిగిన సహించేది లేదని ప్రతి ఒక్క అర్హులైన ప్రజలకు ఈ ప్రజా పరిష్కార వేదికలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రెడ్డి శేఖర్ ఎంపీడీవో రామా నాయక్ వివిధ శాఖలుకు సంబంధించిన అధికారులు మండల కన్వీనర్ ముబారక్ కన్వీనర్ రాజారెడ్డి రామకృష్ణారెడ్డి జయ చంద్ర దేరంగుల గంగరాజు శంకర్ కొరుగుటపల్లి శ్రీనివాసులు శ్రీశైలం రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ పదో తరగతి మోడల్ పేపర్స్ ఎంతో ఉపయోగపడ్డాయి..

విశాలాంధ్ర- ధర్మవరం : రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులకు యూటీఎఫ్ తయారుచేసిన మోడల్ టెస్ట్ పేపర్లు ఎంతగానో ఉపయోగపడ్డాయని, వారికి అధిక మార్కులు వచ్చే అవకాశం ఉందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు సెట్టిపి జయచంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ మోడల్ టెస్ట్ పేపర్లో ఇచ్చిన ప్రశ్నల్లో 70 మార్కులకు పైగా రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తెలుగులో 74 మార్కులు, హిందీలో 85 మార్కులు, ఆంగ్లంలో 43 మార్కులు, గణితములో 85 మార్కులు, ఫిజికల్ సైన్స్ అండ్ బయాలజీ సైన్స్ లో 76 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 74 మార్కులు రావడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమంలో కూడా అగ్రగామి సంఘంగా ఉంటూ విద్యార్థుల వికాసం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పుస్తకాలను చదువుతూనే పరీక్షలు దగ్గరగా వచ్చేటప్పటికి విద్యార్థులకు సీనియర్లతో మోడల్ పేపర్స్ తయారు చేయించామని.. ఇంతటి మార్కులు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో 1,59,000 మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు, 25,000 మంది తెలుగు మీడియం విద్యార్థులకు మా మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశామన్నారు. మోడల్ టెస్ట్ పేపర్లు ఇంత ఆదరణ పొందడానికి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. యూటీఎఫ్ చేపట్టిన ఏ పని అయినా సరే చిత్తశుద్ధితో అందరికీ ఉపయోగపడే తీరులో ఉంటుందని స్పష్టం చేశారు.

పగిలిన శ్రీరామ్ రెడ్డి తాగునీటి పైప్‌లైన్

విశాలాంధ్ర-అమరాపురం : మండల పరిధిలో కెంకెర గ్రామం వద్ద శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పైప్ లైన్ పగలి నీరు వృధా అవుతున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ప్రస్తుతం నీరు మెయిన్ పైప్ లైన్ ద్వారా భారీ స్థాయిలో వస్తుండడంతో నీరు ఎగిసి పడుతున్నది.



అదేవిధంగా హనుమంతనపల్లి సమీపంలో మడకశిర మెయిన్ రోడ్డు ప్రక్కలోని ఏడాది నుండి శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పైప్ లైన్ పగల డంతో నీరు వృథాగా వంకల్లో పారుతున్న కూడా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇక్కడే మహిళలు బట్టలు కూడా ఉతుకుతారు. కలుషితమైన నీరు త్రాగునీటి పైప్‌లైన్ ద్వారా వివిధ ప్రాంతాలకు వెళుతున్న కూడా అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణం అధికారులు నీటివృథా అరికట్టాలని కోరారు.

In the court of Addl. Junior Civil Judge
Dharmavarm

OS No:536/2022

Between :
S.Sadaknee........ Plaintiff/Petitioner
V/s
M.K.Rahamathulla....Defondents/Respondents

Notice to Defondent

To,
M.K.Rahamthulla S/o M.K. Hussian peera
D.No.24/666, Siddaiah Gutta
Dharmavaram Town & Mandal
Sri Sathya Sai Dist.

పై దావాలోని వాది, ప్రతివాదులైన మీ మీద పై కోర్టు నందు దావా వేసియున్నారు. పై కోర్టు వారు పై దావాను 02/05/2025వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున మీరు ప్రత్యక్షముగా కాని, వకీలు ద్వారా కానీ పై తేదిన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు నందు హాజరు కావలెను. లేని యెడల పైకోర్టు వారు మీ పరోక్షంగా దావాను తీర్మానిచెదరు

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 02/05/2025

ఇట్లు
A.Krishna Mohan & K.Bhaskar
Advocates,
Dharmavaram
Cell No : 9247324437

చట్టపరిధిలో గ్రామస్తులు జీవించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం : గ్రామ ప్రజలందరూ చట్టపరిధిలోనే జీవించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. బుధవారం సిబ్బందితో కలిసి మండల పరిధిలోని నేలకోట తండాలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గొడవలకు, పేకాటకు, మద్యానికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, అలా ఇస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డైల్ 100, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు.

నాపై నింద మోపడం సమంజసం కాదు

కేహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలోని కె హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్వి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దూరవిద్య పరీక్షల్లో ఎస్వీ యూనివర్సిటీ దూరవిద్య కోఆర్డినేటర్లు నాకు లక్షల రూపాయలు డబ్బులు ఇచ్చినట్లు నిందలు మోపడం సరికాదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కొంతమంది విద్యార్థుల సంఘం నాయకులు మా కళాశాలకు వచ్చారని.. ఎస్వీ యూనివర్సిటీ కోఆర్డినేటర్లు మా కళాశాల కు లంచం ఇచ్చినట్టు చెప్పడం పద్ధతి కాదన్నారు. మా కళాశాలలో ఏ పరీక్షలు జరిగినా కూడా నియమ నిబంధనలు ప్రకారమే తప్పక జరుగుతాయని స్పష్టం చేశారు. దూరవిద్య పరీక్షలు రాసే విద్యార్థుల వద్ద డీల్ కుదిరినట్లు చేసిన ఆరోపణలు అవాస్తవాలని తెలిపారు. మా కళాశాలలో డబ్బులు ఇచ్చి పరీక్షలు రాయించడం అనేది జరగదని తెలిపారు. ఇలాంటి వాటికి తాను అవకాశం ఇవ్వనని తెలిపారు.

వైభవంగా చౌడేశ్వరి దేవి గ్రామోత్సవం

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాలలో భాగంగా బుధవారం పృరవాండ్లపల్లిలో నాలుగవ రోజు గ్రామస్తులు అమ్మవారికి కాయ కర్పూరాన్ని సమర్పించారు. వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండాలని గ్రామస్తులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. యువకులు, మహిళలు పాల్గొని దేవి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని అమ్మవారు 15 రోజులపాటు పలు గ్రామాలలో ఊరేగింపు ఉత్సవంలో ప్రజలకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తారని, రాత్రికి గాజుల పల్లె గ్రామంలో అమ్మవారి ఉత్సవ వేడుకలు జరుగుతాయన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమా

విశాలాంధ్ర-కదిరి టౌన్ : పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులుకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు బుధవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమా తెలిపారు. పాలిటెక్నికల్ కళాశాలలోనే ఈనెల 2 వ తేదీ నుంచి కళాశాల అధ్యాపకులుచే శిక్షణ ఇస్తున్నామన్నారు, శిక్షణ కాలంలో స్టడీ మెటీరియల్‌ను అందచేస్తామన్నారు, ఈనెల 30న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నేడు సమావేశం

విశాలాంధ్ర -ధర్మవరం : మేలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల వేడుకల ఏర్పాట్లపై ఈ నెల 3వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆలయంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అడహాక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ సమావేశానికి ఉభయ దాతలు, సేవా కార్యకర్తలు, భక్తాదులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆసక్తి గల పుర ప్రముఖులు పాల్గొని తమ విలువైన సలహాలు సూచనలు అందించాలని సూచించారు. బ్రహ్మోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తగిన సన్నాహాలు చేయుటకు ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఘనంగా ఉట్ల పరుష మహోత్సవం

విశాలాంధ్ర, గోరంట్ల : మండలంలోని జీనం వాండ్ల పల్లి వద్ద వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయం ఎదుట ప్రతి ఏడాది ఉగాది పండుగ సందర్భంగా ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఉట్ల పరుష మహోత్సవంను బుధవారం గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు తిలకించేందుకు తరలివచ్చారు. మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. అలాగే ఉట్లు మాను ఎక్కేందుకు యువకులు పోటీపడగా మధు అను యువకుడు ఉట్ల మాను పైకి ఎక్కి ఉట్టి కొట్టాడు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 03, ఏప్రిల్ 2025

నీరు నిల్వని తొట్టె..!

విశాలాంధ్ర- బొమ్మనహాళ్ : మండలంలోని పలు గ్రామాల్లో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్టెలు వైకాపా నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా మారాయి. మండలంలోని గోవిందవాడ, కళ్ళు దేవనహళ్లి, బండూరు, కళ్ళు హెాళ, తదితర పంచాయతీలోని పశువుల నీటి తొట్టె నిర్వహణ లేక చిల్లచెట్లతో నిండిపోయి నిరుపయోగంగా మారాయి. వాటికి చిన్నపాటి మరమ్మతులు చేపడితే తిరిగి వినియోగంలోకి వచ్చే అవ కాశం ఉంది. పాడైన తొట్టెలను మరమ్మతులు చేపట్టి నీటితో నింపాల్సిన ఉపాధిహామి, పంచాయతీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. వేసవి నేపథ్యంలో అధికారులు స్పందించి తొట్టెలను వినియోగంలోకి తీసుకు రావాలని పశుపోషకులు కోరుతున్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు భూముల పరిశీలన

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని హెచ్.డి.హళ్లి పంచాయతీ గాయత్రి కాలనీ గ్రామ సమీపాన పరిశ్రమల ఏర్పాటు కోసం బుధవారం జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్, ఆర్డిఓ ఆనంద్ కుమార్‌లు మండల రెవెన్యూ అధికారులతో కలిసి భూములను పరిశీలించారు. హెచ్‌డి హళ్లి పంచాయతీ గాయత్రి కాలనీ గ్రామం వద్ద సుమారు 2300 ఎకరాల భూమిని గుర్తించినట్లు వారు తెలిపారు. నీళ్లు లేక పంటలు పండించడానికి వీలులేని బంజరు,బీడు భూములను పరిశ్రమల ఏర్పాటు కొరకు ప్రభుత్వం భూములను తీసుకోవడం జరుగుతుందన్నారు. హెచ్‌డిహళ్లి పంచాయతీలో డీకేటి భూములు మొత్తం విస్తీర్ణం 2 2 9 5. 72 ఎకరాలు, పట్టా భూములు6.64 ఎకరాలు, కుంట 26.65 ఎకరాలు, క్వారీ కింద భూములు 34.73 ఎకరాలు, గ్రానైట్ తవ్వకాలు కింద భూములు 27.77 ఎకరాలు, గాయత్రి కాలనీ గ్రామకంఠం కింద 17.32 ఎకరాలు, వడ్రహట్టి గ్రామకంఠం కింద 0.35 ఎకరాలు, మొత్తం హెచ్ డి హళ్లి పంచాయతీ వ్యాప్తంగా 2409.18 ఎకరాలు ఉన్నట్లు తహసిల్దార్ సుబ్బారావుతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ జిల్లా కలెక్టర్ చేతన్‌తో మాట్లాడుతూ గాయత్రి కాలనీ గ్రామానికి 8 కిలోమీటర్ల దూరంలో కర్ణాటకలోని శిర పట్టణం జాతీయ రహదారి -4 ఉందని, ఇక్కడ నుంచి కర్ణాటకలోని ఇండస్ట్రియల్ ఏరియా వసంత నర్సాపురంకు మండలం నుంచి వందలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులు ఫ్యాక్టరీలకు వెళుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఇక్కడ పరిశ్రమలను తీసుకువస్తే నిరుద్యోగ సమస్య తీరుతుందని ఇటీవల పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గంలోని గుండమల గ్రామానికి విచ్చేసినప్పుడు మడకశిర తోపాటు గాయత్రి కాలనీలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీర్చుతామని ఇచ్చిన మాటను నెరవేర్చే క్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆర్డీవో ఆనంద్ కుమార్ తహసిల్దార్ సుబ్బారావు, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు పుట్టినిల్లు.. మరవకొమ్మ

ప్రమాదమని తెలిసినా పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు

విశాలాంధ్ర -శింగనమల : అమరావతి నుండి అనంతపురం వరకు ఆరు రోడ్ల లైను వేస్తున్నారు. గ్రామాలలో అండర్ పాస్ బ్రిడ్జిలు వేస్తూ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నియోజకవర్గ కేంద్రం శింగనమల మరవకొమ్మకు రోడ్డు రాగానే అండర్పాస్ బ్రిడ్జి లేకుండా మరవకొమ్మన ఉన్న రోడ్డును కొండగుట్టల్లో చీల్చుకెళ్ళి శింగనమల నుండి జిల్లా కేంద్రం అనంతపురం వెళ్లాలన్న కుడి నుండి ఎడమవైపుకు దాటుకోవాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే భయంతో రోడ్డును దాటుకునే పరిస్థితులు దాపురించాయని, ఈ విషయమై హైవే అధికారులకు ఎన్నిసార్లు విన్నపాలు చేసినను నిమ్మకు నీరెత్తి న్నట్లు వ్యవహరిస్తున్నారని, ప్రాణాలు పోయేంతవరకు అధికారులకు గుర్తుకు రాదేమోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తాడిపత్రి నుండి శింగనమలకు రావాలంటే కూడా అండర్పాస్ బ్రిడ్జి లేకుండా హైవే అధికారులు ప్లాన్ లేకుండా శింగనమల మండల ప్రజల ప్రాణాల మీదకు తెచ్చి పెట్టారని, తాడిపత్రి అనంతపురం నగరాలకు వెళ్లాలంటే మరవకొమ్మ లో హైవే మీదకు వెళ్లే సమయంలో ఎటొచ్చి వచ్చి ఏమి జరుగుతుందోనని వాహనదారులు భయభ్రాంతులకు లోనవుతున్నారు, గతంలో ఎమ్మెల్యే కలెక్టర్ మరవ కొమ్మన రోడ్డును పరిశీలించి శింగనమల ప్రజలకు అనుకూలమైన పరిస్థితులు కల్పించాలని హైవే అధికారులను కోరినా హైవే అధికారులు ఇంతవరకు అనుకూలమైన రోడ్డును వేయకపోవడం కలెక్టర్ వినతు లు కూడా ధిక్కరించారని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండాకాలం జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మలేరియా అధికారి ఓబుల్ ఆదేశం ప్రకారం బుధవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు నంబర్ 3 సచివాలయం లోని ఏం ఎఫ్ టు డ్రైరీ పరిశీలించారు. అక్కడికి వచ్చిన గర్భవతులకు బాలింతలకు ఎండకు ఎక్కువగా తిరగకుండా ఉండాలని సూచనలు జాగ్రత్తలు తెలిపారు . వేసవి నీ దృష్టిలో ఉంచుకొని వారికి వడదెబ్బ గురించి కూడా అవగాహన కల్పించారు. అదేవిధంగా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ను పరిశీలించి అక్కడ ల్యాబ్ టెక్నీషియన్ శిరీష కు తగు సూచనలు సలహాలు ఇచ్చారు పి ఎస్ సి కి జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పక డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గునియా కామెర్లకు రక్త పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జుబేదా ఏఎన్ఎం మరియమ్మ ల్యాబ్ టెక్నీషియన్ శిరీష ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా దర్బారులో పలు సమస్యలపై అర్జీలు దాఖలు

విశాలాంధ్ర - గార్లదిన్నె : సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం లో ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం జరిగినటువంటి ప్రజాదర్బార్ లో కల్లూరు పలు సమస్యల మేరకు వినతి పత్రాలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి అందజేశారు ముఖ్యంగా మండలంలోని పలు సమస్యలు డ్రైనేజీలో సిసి రోడ్లు మట్టి రోడ్ లో కొన్ని గ్రామాలలో వీధిలైట్లు లేక రాత్రివేళ పల్లె ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయాన్ని సామల మధు ఈ విషయం మేరకు ఈరోజు ఎంపీడీవో కార్యాలయంలో జరిగినటువంటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో పలు సమస్యలపై వివిధ రకాల అర్జీలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి అందజేసి ఇటువంటి సమస్యలకు పరిష్కారం అందజేయాలని కోరారు.

మెట్టు విశ్వనాథరెడ్డి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర- కనేకల్ : రాయదుర్గం నియోజకవర్గంలోని వైసిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయదుర్గం పట్టణం నందు, మెట్టు విశ్వనాథరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా కనేకల్ మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి మెట్టు విశ్వనాథరెడ్డికి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, అందరూ కలిసి విశ్వనాథ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, వైసిపి నాయకులు కార్యకర్తలు అందరూ అనంతరం మెట్టు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన మీ అందరికీ నేను ఎంతో రుణపడి ఉన్నానని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు, ఈ కార్యక్రమంలో కనేకల్ మండల వైసీపీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీని పరామర్శించిన కన్వీనర్

విశాలాంధ్ర - యాడికి : మండల పరిధిలోని కమలపాడు గ్రామానికి చెందిన యాడికి వైస్ ఎంపీపీ చెన్నప్ప గత కొన్ని రోజుల క్రితం గుత్తి రాజాపురం వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం విధితమే. అనంతరం కమలపాడు చేరుకున్న విషయం తెలుసుకున్న వైసీపీ యాడికి మండల కన్వీనర్ సంజీవ రాయుడు బుధవారం కమలపాడు వెళ్లి చెన్నప్పను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని, అన్ని విధాల ఆదుకుంటానని చెన్నప్ప కుటుంబీలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి, జయుడు తదితరులు కన్వీనర్ వెంట ఉన్నారు.

ప్రమాదం నుంచి తప్పించుకున్న రామాంజనేయులు

విశాలాంధ్ర - శింగనమల : మండలం సోదన పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రామాంజనేయులు బుధవారం ఉదయం అనంతపురం తన పనిమీద వెళుతుండగా మరవ కొమ్మ నుండి హైవే లోకి ఎక్కే సమయంలో టూ వీలర్ పై నిదానంగా సిగ్నల్ ఇచ్చుకుంటూవెళుతున్న రామాంజనేయులును ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో పది అడుగుల ఎత్తులో ఎగిరిపోయి డివైడర్లు అవతల పడడంతో చేతులు కాళ్లు ఫ్రాక్చర్ కావడంతో హుటా హుటిన అనంతరం ఆసుపత్రికి తరలించారు, డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్సకోసంబెంగుళూరు కు తరలించారు, ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు, ఇప్పటికైనా సిక్స్ వే అధికారులు నియోజకవర్గ కేంద్రాన్ని గుర్తించి, తాడిపత్రి నుండి శింగనమలకు రావడానికి, శింగనమల నుండి అనంతపురం వెళ్లడానికి సరైన రోడ్డు మార్గాన్ని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యమైన వైద్య సేవలు జీజీహెచ్ ద్వారా అందించాలి

వైద్యులందరూ నిర్ణీత సమయంలో విధులకు హాజరుకావాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర -అనంతపురం : జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అనంతపురం జీఎంసీ, జిజి హెచ్ వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలని, పనివేళల్లో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. బుధవారం స్థానిక అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని విభాగాల అధిపతులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యులందరూ తమవృత్తి ధర్మాన్ని విస్మరించరాదన్నారు. అంతేకాక జీఎంసీ మరియు జీజీహెచ్ వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలని మరియు పనివేళల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని అన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అకడమిక్ యాక్టివిటీకి పూర్తి బాధ్యత వహిస్తారన్నారు. రోగి సంరక్షణకు సంబంధించి మొత్తం బాధ్యతలను సూపరింటెండెంట్ నిర్వహిస్తారన్నారు. హెచ్ఓడి లందరూ తమ సహకారాన్ని అడ్మినిస్ట్రేటర్‌కు అందించే విధంగా సమన్వయంతో పనిచేయాలని అందరూ కలిసి ఒక టీం వర్క్ గా ప్రజల కోసం కోసంపనిచేయాలన్నారు. జీఎంసీ, జి జి హెచ్ మరియు ఎస్ఎస్‌హెచ్ యొక్క అన్ని హెచ్ ఓ డి లు తమ తమ విభాగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలన్నారు.జీఎంసీ ,ప్రిన్సిపల్ మం జూరైన అన్ని పీజీ సీట్లు మరియు సీనియర్ రెసిడెన్స్ పోస్టులను భర్తీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి ముందు ఆస్పత్రిలో రోగులకు అందిస్తూ ఉన్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ తినడం జరిగింది. రోగులను ఇక్కడ సదుపాయాలు ఎలా ఉంది అని విచారించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఒడిసి రూరల్ : మండల పరిధిలోని చౌడే పల్లి గ్రామంలో చౌకదన్యపు డీలర్ నిమ్మల ఆంజనేయులు సతీమణి రత్నమ్మ గుండె పోటు తో మృతి చెందారనే సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే, పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు హుటా హుటీనా ఆ గ్రామానికి వెళ్ళి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు రత్నమ్మ భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలు రత్నమ్మ భర్త ఆంజనేయులు ,వారి పిల్లలను దగ్గరికి తీసుకొని ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ పరంగా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రత్నమ్మ మృతి అత్యంత బాధాకరమని ఆమె లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. టీడీపీ తరపున ,మా కుటుంబం తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే తో పాటు మండల టీడీపీ కన్వీనర్ జయ చంద్ర,, స్థానిక సర్పంచ్ నాగేంద్ర ,స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర -ధర్మవరం : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు నాయకులు, మండల కన్వీనర్ జేవి. రమణ, కో కన్వీనర్ అయూబ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్మవరంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ధర్మవరం సిఐటియు ఆఫీస్ నుంచి కళాజ్యోతి కాలేజ్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ,కో కన్వీనర్ టి అయుబ్ ఖాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రెగ్యులర్ చేస్తామని., సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేస్తామని హామీలు ఇవ్వడం జరిగింది అన్నారు.కానీ అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వాత కార్మికులను నట్టేట ముంచే విధంగా ఆప్కాస్ పద్ధతిని రద్దుచేసి, కాంట్రాక్ట్ పద్ధతిని మరల అమలు చేయాలని ప్రతిపాదనలు కూటమి ప్రభుత్వం రూపొందిస్తున్నదని, గతంలో వైయస్సార్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిని రద్దుచేసి అప్కాస్ విధానాన్ని అమలు చేసి కార్మికులకు వేతనాలు పెంచి కార్మికులను రెగ్యులర్ చేయకపోయినా, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రతి నెల వేతనాలు వచ్చే విధంగా ఆప్కాస్ పద్ధతిని తీసుకొని వచ్చి కార్మికులను ఆదుకున్నరని తెలిపారు.కానీ కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేయాలని ఆలోచిస్తున్నారని, ఇటువంటి దుర్మార్గమైన ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని, గతంలో చంద్రబాబు ప్రభుత్వం కార్మికులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టినందుకు అధికారాన్ని కోల్పోయి, తిరిగి అధికారంలోకి రావడానికి కార్మికులకు అనేక రకమైన మోసపూరితమైన హామీలు ఇచ్చి,ఆ హామీలను అమలు చేయకుండా కార్మికులను మరింత ఇబ్బందులు గురి చేసె పద్ధతులు అమలు చేయాలనుకోవడం కార్మికులకు మోసం చేయడమేనని వారు మండిపడ్డారు.ఈరోజు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర అని, పాలకులు చెపుతున్నారంటే అది కేవలం మున్సిపల్ కార్మికులు చేస్తున్న పారిశుధ్య, పరిశుభ్రత కారణంగానే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర అనిచెప్పుకోవడానికి గాని. చంకలు గుద్దుకోవడానికి గాని అవకాశం ఉంటుందని తెలిపారు.అటువంటిది కార్మికులకు నష్టం కలిగించే విధానాలు తీసుకొని వస్తే రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులను కలుపుకొని అనేక రకమైన పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, ఇప్పటికైనా కార్మికులకు నష్టం కలిగించే పద్ధతులు మానుకోవాలని,చేతనైతే మంచి చేయాలే తప్ప కార్మికులకు నష్టం కలిగించరాదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ హైదర్ వలీ సిఐటియు నాయకులు, మున్సిపల్ పారిశుద్ధ కార్మిక పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం బాబు, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, కమిటీ సభ్యులు, కార్మికులు ,ఇంజనీరింగ్ కార్మిక జిల్లా అధ్యక్షులు బొగ్గు నాగరాజు ,పట్టణ కమిటీ అనిల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ శక్తి యాప్

విశాలాంధ్ర - పుట్టపర్తి: మహిళలకు రక్షణ శక్తి యాప్ అని శక్తి యాప్ పై విస్తృతంగా అవగాహన కల్పించారు. బుధవారం జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ పర్యవేక్షణలో ఈరోజు శక్తి యాప్ పై అవగాహన నిర్వహించారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు. కళాశాలలు , బస్టాండు రైల్వే స్టేషన్, జన సంచారం ఉన్న ప్రదేశాలలో శక్తి బృందాలు పర్యటించి ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తూ ముందుకు వెళున్నారు అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉంది" మహిళలకు బాలికలకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులు అందరూ శక్తీ యాప్ ను వారి ఫోన్ల నందు ఇన్స్టాల్ చేసుకున్నారు.

నూతనంగా చేయించిన విగ్రహాలు

విశాలాంధ్ర - కనేకల్ : కనేకల్ గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఏప్రిల్ ఆరో తేదీన శ్రీ సీతారాముల కళ్యాణం జరుగుతున్నది. ఈ సీతారాముల కల్యాణానికి అర్చకులు విజ్జి స్వామి వారు దాతల సహాయంతో శ్రీసీతారాముల కళ్యాణం జరిగే కళ్యాణం నాడు జరిగే కళ్యాణానికి ముందుగానే శ్రీ సీతారాముల లక్ష్మణ నూతన విగ్రహాలను తెప్పించి శ్రీచిక్కనేశ్వర దేవాలయం నందు పూజలు నిర్వహించి అక్కడ నుంచి మొదలుకొని ఊరేగింపుగా నిర్వహించి శ్రీ సీతారాము లక్ష్మణ విగ్రహాలను శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం సీతారామ లక్ష్మణ స్వామివార్ల విగ్రహాలను అర్చకులు విజ్జి స్వామి వారికి అందజేశారు గ్రామస్తులు.

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర -యాడికి : గుంతకల్లు రెవిన్యూ డివిజినల్ అధికారి, గ్రామ రైతులు యాడికి మండల పరిధిలోని చింతలాయపల్లి గ్రామరైతుల తో ఈనెల 4న ఉదయం 10.00గంటలకు రచ్చకట్ట దగ్గర, 11.30 గంటలకు కుం దనకోట గ్రామములో చింత లాయపల్లి గ్రామములోని చౌడే శ్వరి దేవాలయము ఎదురుగ వున్న ఖాళి స్థలంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌పై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశము నిర్వహించ నున్నట్లు తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి బుధవారం తెలిపారు. కుందనకోట, చింతలాయపల్లి గ్రామాల రైతులు అందరు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

ఉచిత కుట్టు మిషన్‌ల శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - శింగనమల : మండల వ్యాప్తంగా ఈనెల 7వ తేదీ నుండి పేదింటి మహిళలకు స్వయం ఉపాధి కై ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉచిత కుట్టు మెషిన్ల పంపిణీ పథకం ప్రారంభమౌవుతుందని ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తూ కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేస్తారని 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో 60 నియోజకవర్గాలలోని, నియోజకవర్గానికి 3 వేల చొప్పున మొత్తంగా 1లక్ష వరకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయనున్నారన్నారు. బిసి, ఈబిసి, ఓసి మహిళలుమాత్రమే ఈ పథకానికి అర్హులని, ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రము, వయసు 20నుండి 40సం. మధ్య ఉండాలని, ఆదాయం సంవత్సరానికి గ్రామాల్లో 1.5లక్షలు, పట్టణాల్లో 2లక్షలకు మించరాదని, వితంతువులు,దివ్యాంగ మహిళలకు ప్రాధాన్యం ఇస్తారన్నారు. ట్రైనింగ్ తీసుకునే సమయం లో హాజరు కనీసం 70 శాతం ఉంటె కుట్టు మెషిన్ ఇస్తారని, ప్రస్తుతం బీసీ ఈ డబ్ల్యూ ఎస్ కులాలకు చెందిన మహిళలు మాత్రమే అర్హులన్నారు. గ్రామ లేదా వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుండాలన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- డి హిరేహాల్ : మండలం రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అందరూ మెట్టు విశ్వనాథ ఇంటికి చేరుకుని విశ్వనాథ్ రెడ్డికి కేక్ కట్ చేసి పూలమాలలో వేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంత అభిమానం ఆప్యాయత నాపై గౌరవం పెట్టి నాకుసన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.